




నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

మెదక్
సంగారెడ్డి
సిద్దిపేట

ఆదివారం 3 ఆగస్టు 2025


## ప్రాజెక్ట్‌ల పేరుతో కేసీర్ లక్షల కోట్ల అవినీతి

## గెలుపు గుర్రాలకే ప్రాధాన్యత

### - పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్‌గౌడ్




అందోల్ మేజర్ న్యూస్: తెలంగాణ రాష్ట్రంలో ప్రాజెక్టుల పేరుపై అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ లక్షల కోట్ల అవినీతికి పాల్పడినట్లు పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఆరోపించారు. జనహిత పాదయాత్ర కార్యక్రమంలో భాగంగా శనివారం పట్టణ శివారులోనే ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన ప్రసంగించారు.ప్రాజెక్టు విషయంలో ఇంజనీర్లు చెప్పినా... కేసీఆర్ వినకుండా తన సొంత లాభం కోసం, తనకి ఇష్టం ఉన్న చోట ప్రాజెక్టును కట్టించారన్నారు. ప్రాజెక్టు నిర్మాణం రూ.40 వేల కోట్లు కాగా, కమిషన్‌ల కోసం రూ.లక్షన్నర కోట్లకు పెంచారని, రూ. లక్ష కోట్ల అవినీతికి పాల్పడ్డారని ఆయన ఆరోపించారు. ప్రాజెక్టు పిల్లర్లు కుంగితే ఏమైతదని కేటీఆర్ ఎద్దేవా చేసి మాట్లాడారని, కూలుతున్న ఇంట్లో మీ కుటుంబాన్ని ఉంచుతారా అని ఆయన ప్రశ్నించారు.

మిగతా 8లో

## బీజేపీ పాలనలో పేదల 65లక్షల ఓట్లు గల్లంతు

### : రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్



మిగతా 8లో

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు శరవేగంగా పూర్తయ్యేలా చర్యలు

### : జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



- అంగన్వాడి కేంద్రాలలో ఆటపాటల ద్వారా పూర్వ ప్రాథమిక విద్యా కార్యక్రమాలను నిర్వహించాలి
- జిల్లాలో అంగన్వాడీలు, ప్రాథమిక పాఠశాలలు బలోపేతం చేసే దిశగా కృషి
- గ్రామంలో పరిసరాల పరిశుభ్రత ఫ్రైడే....డ్రై డే పటిష్టంగా అమలు చేయాలి రామాయంపేటలో విస్తృతంగా పర్యటించిన

జిల్లా కలెక్టర్

మిగతా 5లో

## ప్రభుత్వం కుట్రపూరితంగానే దేవాదాయ శాఖకు అప్పగించింది



మిగతా 5లో

## అమ్మపాలే అమృతం
## ముర్రుపాలలో పోషకాలు మెండు

- పోతపాలతో అనారోగ్య సమస్యలు
- వారం రోజుల పాటు అవగాహన సదస్సులు
- ప్రారంభమైన తల్లిపాల వారోత్సవాలు



మిగతా 4లో

# జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ఘనంగా బోనాల పండుగ



మద్దూర్/మేజర్ న్యూస్ : మద్దూరు మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ ప్రభుత్వ పాఠశాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆధ్వర్యంలో శనివారం బోనాల పండుగ వేడుకలు ఘనంగా నిర్వహి. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాంప్రదాయ పండుగ అయిన బోనాల పండుగను పాఠశాలలో అత్యంత వైభవంగా జరుపుకోవడం జరిగిందన్నారు. విద్యార్థులు బోనాలు అలంకరణ చేసి పాఠశాలకు తీసుకువచ్చారు. పోతరాజు వేషదరణలతో పాఠశాలలో అలరించారు. పాఠశాలలో బోనాల పండుగను జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పేదల జీవితాల్లో వెలుగులు : కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రభుదాస్

## – రేషన్ కార్డుల పంపిణీ నుంచి ఉచిత బస్సు ప్రయాణం వరకూ

### ప్రతి పేద కుటుంబానికి మద్దతుగా పథకాల ప్రవాహం



కొండాపూర్, మేజర్ న్యూస్ : కాంగ్రెస్ ప్రభుత్వంలో పేదల జీవితాల్లో వెలుగులు నింపుతున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వాన్ని కొనియాడుతూ, కొండాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రభుదాస్ మాట్లాడుతూ, "ప్రజా పాలన – ప్రజలకోసమే" అనే నినాదంతో ముందుకెళ్తున్న ఈ ప్రభుత్వం పేదల కష్టాలను గమనించి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని తెలిపారు.

**ప్రభుదాస్ మాట్లాడుతూ...**

- గత పది సంవత్సరాలుగా రేషన్ కార్డు లేక వేదనపడుతున్న పేదలకు నూతన రేషన్ కార్డులు అందిస్తూ, ఆరు కిలోల సన్న బియ్యం పంపిణీ చేస్తోంది.
- రెండు లక్షల వరకు వ్యవసాయ రుణమాఫీ,
- గ్యాస్ సిలిండర్ రూ. 500కే,
- మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,
- రైతులకు భరోసా పథకం,
- మరియు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం వేగంగా కొనసాగుతుండటం ప్రజల్లో విశ్వాసాన్ని పెంచుతున్నాయని పేర్కొన్నారు.

"ఇవి కేవలం ఆరంభం మాత్రమే. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల జీవితాల్లో స్థిరమైన మార్పు తీసుకురావడమే లక్ష్యంగా పని చేస్తోంది. ఈ పథకాలు పేదల జీవితాల్లో ఆర్థిక స్వావలంబనకు బలమైన అడుగులు" అని తెలిపారు. ప్రజల మద్దతుతో పాటు పాలనలో పారదర్శకతకు పెద్దపీట వేసిన కాంగ్రెస్ ప్రభుత్వం చరిత్రలో నిలిచే విధంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని అభిప్రాయపడ్డారు.

# శ్రీ కోదండ రామాలయాన్ని దేవదాయ శాఖలో విలీనం చేయడం దుర్మార్గమైన చర్య

**దేవాదాయశాఖ తక్షణమే విలినాన్ని విరమించుకోవాలి, వెంటనే జీవోను రద్దు చేయాలి**

**: మెదక్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి**

మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి : భక్తుల మనోభావాలు దెబ్బ తీసేలా కొదండ రామాలయాన్ని దేవాదాయ శాఖలో విలీనం చేయడం దుర్మార్గమైన చర్య అని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు, మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్రెడ్డి మండిపడ్డారు.అఖిలపక్షం ఆధ్వర్యంలో ఉద్యమం ఉదృతం చేస్తామన్నారు. మెదక్ జిల్లా కేంద్రంలోని కొదండ రామాలయాన్ని దేవాదాయ శాఖలో విలినాన్ని నిరసిస్తూ శనివారం రామాలయం ముందు రహదారిపై బీఆర్ఎస్ నాయకులు, భక్తులతో బైటాయించి రాస్తారోకో చేపట్టారు. ఈ సందర్భంగా పద్మ దేవేందర్ రెడ్డి. మాట్లాడుతూ...పట్టణ ప్రజలు,భక్తుల విరాళాలతో గత 49 సంవత్సరాల క్రితం నిర్మించుకున్న దేవాలయానికి ప్రభుత్వం నేటి వరకు



ఎలాంటి సహాయ సహకారాలు అందించ లేదన్నారు. దినదినాభివృద్ధి చెందిన రామాలయంలో ప్రతి సంవత్సరం సీతారాముల కల్యాణం, వేడుకలతో పాటు శ్రావణ మాస తదితర పూజలు భక్తుల సహకారంతో పాటు దేవాలయ కమిటీ ఆద్వర్యంలో ఘనంగా కొనసాగుతున్నాయన్నారు. ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా ఉదయం 7 గంటలకు పోలీసుల బందోబస్తుతో దేవాదాయ శాఖ అధికారులు దొంగల్లా హుండీతో పాటు దర్భసత్రాన్ని సీజు చేయడం సరికాదన్నారు. ఇట్టి ఆలోచనను దేవాదాయశాఖ తక్షణమే విరమించుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం శిధిలావస్థలో గల దేవాలయాలను పట్టిచుకోకుండా భక్తుల సహకారంతో అభివృద్ధి చెందిన దేవాలయాలను స్వాదినం చేసుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. కేవలం కక్ష్య సాధింపు చర్యలతోనే శ్రీ కొదండ రామాలయాన్ని విలీనం చేస్తున్నారని ఆరోపించారు.



ప్రభుత్వం కుట్ర పూరితంగానే దేవాదాయశాఖకు అప్పగించిందని, దీనిపై న్యాయ పోరాటం చేస్తామన్నారు.రాజకీయ కక్ష్య సాధింపులో భాగంగా భక్తుల మనోభావాలను దెబ్బతీయవద్దని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్, జడ్పీ మాజీ ఉపాధ్యక్షురాలు లావణ్యారెడ్డి,పట్టణ కన్వీనర్ మామిళ్ల. ఆంజనేయులు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణారెడ్డి, న్యాయవాది.జీవన్ రావు,మాజీ కౌన్సిలర్లు జయ రాజు,ఆర్కే శ్రీనివాస్, మాయ. మల్లేశం, విజయలక్ష్మి, హవెలిఘనపూర్ మండల పార్టీ అధ్యక్షులు సిహెచ్. శ్రీనివాస్ రెడ్డి, నాయకులు కిష్టయ్య, ఆంజనేయులు, శంకర్, తుమ్మ లక్ష్మీనారాయణ,శ్రీనివాస్,మోహన్, గట్టేష్, నగేష్, ఇస్మాయిల్, నరేందర్ రెడ్డి, కిష్టారెడ్డి,బిఆర్ఎస్ యువ నాయకులు,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# 20వ విడత పిఎం కిసాన్ నిధుల విడుదల



రామాయంపేట మేజర్ న్యూస్ : ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ చేతుల మీదుగా 20వ విడత పిఎం కిసాన్ నిధుల విడుదల కార్యక్రమం వారణాసిలో శనివారం ఉదయం ప్రారంభించడం జరిగింది రైతులను ఉద్దేశించి ప్రధాన మంత్రి వర్యులు మాట్లాడడం జరిగింది .ఈ కార్యక్రమం ప్రత్యక్ష ప్రసారాన్ని రామాయంపేట రైతువేదిక నందు రైతులకు వీడియో కాన్ఫరెన్స్ విధానం ద్వారా ప్రదర్శింపబడడం జరిగింది ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ సహాయ వ్యవసాయ సంచాలకులు రాజ్ నారాయణతో పాటుగా వ్యవసాయ విస్తరణ అధికారులు శ్రీనివాస్, సాయి కృష్ణ, సందీప్, ప్రవీణ్ కుమార్ మరియు ప్రాథమిక సహకార సంఘం కార్యనిర్వాహణాధికారి నర్సింలు మరియు కోనాపూర్ రైతు ఉత్పత్తిదారుల సంఘం సభ్యులు మరియు ఇతర రైతులు పాల్గొనడం జరిగింది ఈ సందర్భంగా ఇన్చార్జి సహాయ వ్యవసాయ సంచాలకులు మాట్లాడుతూ రామయంపేట డివిజన్ వ్యాప్తంగా 20వ విడత పిఎం కిసాన్ నిధులు 21 263 మంది రైతులకు 2000 రూపాయల చొప్పున సుమారుగా 4.25 కోట్ల నిధులు డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్ఫర్ విధానం ద్వారా వారి ఖాతాల్లో జమ చేయడం జరిగింది, జనవరి 31 2019 లోపు పట్టాదారు పాస్ పుస్తకం కలిగి ఉండి పీఎం కిసాన్ మార్గదర్శకాలను అనుసరించి అర్హత కలిగిన ప్రతి రైతుకు సంవత్సరంలో మూడు విడుతలగా 2000 చొప్పున ప్రతి రైతు కుటుంబానికి 6000 రూపాయల డబ్బులు నేరుగా వారి ఖాతాల్లో జమ చేయడం జరిగింది ఈ పథకం యొక్క ముఖ్య ఉద్దేశం చిన్న సన్నకారు రైతులకు తమ వ్యవసాయ అవసరాల నిమిత్తం ఎరువులకు పురుగు మందుల కొనుగోలుకు సాగు సంబంధ ఇతర అవసరాలకు ఉపయోగపడే విధంగా. ఎవరిపైన ఆధారపడకుండా అత్యంత పారదర్శకంగా రైతుల యొక్క ఖాతాల్లో నేరుగా డబ్బులు వేయడం వలన రైతులకు ఎంతో ఉపయోగంగా ఉంటుంది

# తల్లీ పాల వారోత్సవాలు





రామాయంపేట మేజర్ న్యూస్ : రామాయంపేట సెక్టార్లు రామాయంపేట పట్టణంలో అంగన్వాడీ సెంటర్ XII లో అంగన్వాడీ టీచర్ భాగ్యలక్ష్మి ఆధ్వర్యంలో ఘనంగా తల్లిపాల వారోత్సవాలు ర్యాలీ నిర్వహించి అనంతరం తల్లిపాల ప్రాముఖ్యత గురించి గర్భిణీలకు తల్లులకు వివరించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ సుజనా మరియు ఏఎన్ఎం ఆశ కార్యకర్తలు మరియు తల్లులు పాల్గొన్నారు.

# నేటి తరానికి క్రమశిక్షణతో కూడిన

## చదువు అవసరం : డాక్టర్ బ్రహ్మం



సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : భవిత కళాశాలలో విద్యార్థులకు డాక్టర్ బ్రహ్మం సార్చే విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో డాక్టర్ బ్రహ్మం సార్ విద్యార్థులకు చదువు క్రమశిక్షణ పెద్దవారితో ఎలా ఉండాలో తెలియజేయడం జరిగింది అలాగే తల్లిదండ్రులు యొక్క గొప్పతనాన్ని విద్యార్థులకు తెలియజేశారు అలాగే విద్యార్థులు జీవితంలో అత్యున్నత స్థానంలో ఉండాలంటే లక్ష్యంతో ముందుకు సాగాలని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కరస్పాండెంట్ బాలరాజు, మధుకర్ రెడ్డి, రాజు భవిత కళాశాల అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా పింగళి వెంకయ్య జయంతి వేడుకలు



కుకునూరుపల్లి,మేజర్ న్యూస్ : జాతీయ పతాక రూపకర్త స్వాతంత్ర సమరయోధుడు పింగళి వెంకయ్య149వ జయంతి సందర్భంగా కుకునూరుపల్లి మండల కేంద్రంలో ప్రాథమిక పాఠశాలలో ఆవరణలో పింగళి వెంకయ్య చిత్రపటానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి, మండల విశ్వహిందూ పరిషత్ అధ్యక్షుడు నందకిషోర్ శర్మ పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులకు మహనీయుడు పింగళి వెంకయ్య జాతీయ జెండా రూపకర్త స్వాతంత్ర సమరయోధుడు అయన గొప్పతనం గురించి వివరించుకుంటూ ఆయనను స్మరించుకున్నారు. విద్యార్థులకు నందకిషోర్ శర్మ పండ్లు స్వీట్లు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో బజరంగ్దళ్ మండల అధ్యక్షుడు కొంతం రాజు రామచంద్రం శంకర్ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# పాఠశాల అభివృద్ధిలో దాతల పాత్ర

కుకునూరుపల్లి,మేజర్ న్యూస్: ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధిలో దాతల పాత్ర మరువలేనిదని కుకునూర్పల్లి ఎంఈఓ బచ్చలి సత్తయ్య అన్నారు. కుకునూరుపల్లి మండలం తిప్పారం గ్రామానికి చెందిన సయ్యద్ తఫ్రీజ్ ఆర్థిక సహాయంతో ఉన్నత,ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న 120 మంది విద్యార్థులకు టై బెల్టు లు శనివారం అందచేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు జరిగిన సమావేశంలో ఎంఈఓ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు అందరూ ఒకేలా ఉండాలని ఆలోచించి అందగా నిలవడం అభినందనీయమని పేర్కొన్నారు. దాతల సహకారాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. చక్కగా చదువుకొని చదువుకుని భవిష్యత్ లో పాఠశాల కు సహకారం అందించేలా తయారు కావాలని తెలిపాడు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి, మౌలిక సదుపాయాల కల్పనకు దాతలు ముందుకు రావాలని కోరారు. దాత తఫ్రీజ్ మాట్లాడుతూ చక్కగా చదువుకుని గ్రామానికి పేరు తేవాలన్నారు. కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు సి హెచ్.రవి, ఉపాధ్యాయులు



శివకుమార్,అంజయ్య, రవీందర్ ,అరుణ,అనిల్, కనకయ్య ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు రామకృష్ణ రెడ్డి,మాధురి,సి ఆర్ పి సంతోష్, ఏ ఏ పి సి చైర్ పర్సన్ రేణుక,బి జె వై యం అధ్యక్షుడు నవీన్ సాయి, విద్యార్థుల తల్లి తండ్రులు యువకులు పాల్గొన్నారు.

# నస్కల్ ప్రభుత్వ పాఠశాలలో బోనాల పండుగ సంబరాలు



రామాయంపేట మేజర్ న్యూస్ : నిజాంపేట మండల పరిధిలోని నస్కల్ ప్రాథమిక పాఠశాల మరియు హరిజనవాడ స్కూల్ లో శనివారం బోనాల పండుగ సంబరాలను చేపట్టామని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సాగరిక,అన్నారు. విద్యార్థులు పోతరాజుల వేషధారణ పలువురిని ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆషాఢ మాసం శ్రావణమాసాన్ని పురస్కరించుకొని తెలంగాణ సంస్కృతికి ఆచార సాంప్రదాయాల ప్రతీక ఊరూరా వాడవాడలా సమర్పించే కానుక బోనమని బోనాల యొక్క ప్రాముఖ్యత విద్యార్థులకు తెలియజేశామన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాస్,ఎల్లం,సుమలత, రాజశేఖర్,రాజయ్య,జాకీరా, తదితరులు పాల్గొన్నారు.

# యూరియా కోసం రైతుల పడిగాపులు

మద్దూర్/దూల్మిట్ట,మేజర్ న్యూస్ : దూల్మిట్ట మండల కేంద్రంలోని సొసైటీ గోడౌన్ వద్ద శనివారం యూరియా కోసం రైతులు పడి కాపులు కాస్తూ బారులు తీరారు. గోడౌన్ కి రెండు రోజులుగా రెండు లోడ్ల యూరియా సుమారు 1060 బస్తాల యూరియా సొసైటీ అధికారులు గోడౌన్ లో పంపిణీ కోసం అందుబాటులో ఉంచారు. శనివారం తెల్లవారుజామున గోడౌన్ తెరవకముందే రైతులు గోడౌన్ వద్దకు వచ్చి లైన్ కట్టి బారులు తీరారు. గంటల తరబడి రైతులు పడి కాపులు కాసిన రైతుకు రెండు యూరియా బస్తాల చొప్పున అధికారులు పంపిణీ చేశారు. యూరియా కోసం రైతుల నుంచి ఆధార్ కార్డు పట్టాదార్ పాస్ బుక్ జిరాక్స్ లతో పాటు పంట వివరాలను అధికారులు సేకరించారు. గంటల తరబడి రైతులు వేచి ఉన్న కొంతమంది రైతులకే యూరియా బస్తాలు దొరకగా మరికొంతమందికి యూరియా దొరకపోవడంతో నిరాశగా వెనుతిరిగి వెళ్లిపోయారు. మండలంలో



ని గ్రామాల రైతులు వేసిన పంటలకు సరిపడా యూరియాను ప్రభుత్వం అందుబాటులో ఉంచాలని పలువురు రైతులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అరకొరగా అందించే యూరియాకు కొర్రీలు పెడుతూ రైతులను ఇబ్బందులకు గురి చేయడం సరికాదని రైతులు ఎద్దేవా చేశారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి వెంటనే రైతులకు సరిపడ ఎరువులను అందుబాటులో ఉంచాలని అన్నారు.

# నార్లపూర్ లో తల్లిపాల వారోత్సవాలు



రామాయంపేట మేజర్ న్యూస్ : నిజాంపేట మండల పరిధిలోని నార్లపూర్ గ్రామంలో శనివారం 3వ అంగన్వాడీ కేంద్రంలో ప్రపంచ తల్లిపాల వారోత్సవాల కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా అంగన్వాడి టీచర్ విజయలక్ష్మి అరుణ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 1 నుండి 7 వరకు తల్లిపాల వారోత్సవాలు నిర్వహించడం జరుగుతుందని తల్లిపాల యొక్క ప్రాముఖ్యత గురించి తల్లులకు గర్భిణీ స్త్రీలకు వివరించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నరసమ్మ,స్వాతి, ఆశ వర్కర్లు గర్భిణీ స్త్రీలు తదితరులు పాల్గొన్నారు.

# ఒకే రకం యూనిఫామ్ తో విద్యార్థులు



రామాయంపేట మేజర్ న్యూస్ : ప్రభుత్వ పాఠశాలలో కూడా ప్రైవేట్ కు దీటుగా విద్యను అందించడం జరుగుతుందని పాఠశాల ఇన్చార్జ్ ప్రధానోపాధ్యాయురాలు అరుణ అన్నారు. ఈ మేరకు నిజాంపేట మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో శనివారం విద్యార్థులకు ఒకే రకం యూనిఫామ్ వేయడం జరిగిందని ప్రభుత్వ పాఠశాలలో కూడా ప్రవేట్ పాఠశాలకు దీటుగా విద్యార్థులకు విద్యనందిస్తున్నామని తెలిపారు. రానా రోజుల్లో విద్యార్థులకు మంచి విద్యను అందించే లక్ష్యంగాముందుకెళ్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజేందర్ శ్రీకాంత్ గౌడ్ శ్రీలత బాలమణిఉన్నారు.

# సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుల సమావేశం



రామాయంపేట మేజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విద్యాశాఖ ఆదేశాలకు అనుగుణంగా నిజాంపేట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం క్లస్టర్ లెవెల్ సాంఘిక శాస్త్ర కాంప్లెక్స్ మీటింగ్ నిర్వహించడం జరిగింది. ఈ మీటింగ్ కు ముఖ్య అతిథిగామండల విద్యాశాఖ అధికారి యాదగిరి హాజరయ్యారు. ఈ మీటింగ్ లో ఆర్ పిలు సబ్జెక్టు లోని లెర్నింగ్ ఔట్కమ్స్ డిజిటల్ కంటెంట్ ని ఉపయోగించడం టీచింగ్ ప్లాన్స్ స్ట్రాటజీస్ ని వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ చారి,ఆర్ పిలు నరేష్,రమేష్,లు క్లస్టర్ లెవెల్ లోని నిజాంపేట, రామాయంపేట,నార్సింగి, మండలాల సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# శివాలయ నిర్మాణానికి భిక్షాటన

జిన్నారం మేజర్ న్యూస్:జిన్నారం మున్సిపాలిటీ సమీపంలోని తాంబేలు గుట్టపై నూతనంగా నిర్మిస్తున్న జీవన జ్యోతిర్లింగ శివాలయానికి భక్తులు ఆలయ కమిటీ సభ్యులు శనివారం భిక్షాటన కార్యక్రమాన్ని చేపట్టారు. ఆరు గ్రూపులుగా ఏర్పడి భిక్షాటన చేస్తూ విరాళాలు సేకరించారు. ఆలయ నిర్మాణంలో గ్రామస్తులను, వ్యాపార సముదాయాల యజమానులను, చిరు వ్యాపారస్తులను భాగస్వాములు చేస్తూ ఇంటింటికి భిక్షాటన చేశారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు భక్తులు స్వచ్ఛందంగా ఇంటింటికి వెళ్లి మహిళల నుంచి విరాళాలను హుండీలో సేకరించారు. లోక కళ్యాణం కోసం ఆలయ నిర్మాణాన్ని చేపడుతున్నట్లు కమిటీ సభ్యులు పేర్కొన్నారు. ఈ మహోన్నత పుణ్యకార్యంలో గ్రామ పెద్దలు యువకులు, మహిళలు భక్తులు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. జిన్నారం పెద్దమ్మ గూడెం నర్రిగూడెం గ్రామాల్లో చేపట్టిన భిక్షాటన కార్యక్రమంలో భక్తుల నుంచి 1,38,099 రూపాయల విరాళాలు సేకరించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, యువకులు ,భక్తులు పాల్గొన్నారు.



# అప్కా షుక్రియా... వీరన్న జీ

## : రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జి మీనాక్షి నటరాజన్

అందోల్ మేజర్ న్యూస్: ప్రముఖ డాక్టర్, దామోదర రాజనర్సింహ ఎన్నికల ఏజెంట్ అద్దంకి వీరన్న ఇంట్లో రెండు రోజుల పాటు వసతి కల్పించిన వీరన్నకు నటరాజన్ సంతృప్తి చెందారు. అందోలు నియోజకవర్గంలో నిర్వహించిన జనహిత పాదయాత్రకు హాజరైన రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జి మీనాక్షి నటరాజ్‌కు జోగిపేటకు చెందిన డాక్టర్ వీరన్న ఇంట్లో శుక్ర, శనివారాల్లో రెండు రోజుల పాటు బస కల్పించారు. నిరాడంబరంగా ఉండే ఆమెకు వీలుగా వసతులు కల్పించడంతో ఆమె సంతృప్తిని వ్యక్తం చేశారు. మొదటి రోజున పాదయాత్రను పూర్తి చేసుకొని శుక్రవారం రాత్రి 9 గంటల ప్రాంతంలో డాక్టర్ ఇంటికి చేరుకున్నారు. రాత్రికి జొన్న రొట్టె, పప్పుతో డాక్టర్ కుటుంబ సభ్యులు, తన వెంట వచ్చిన మహిళలతో కలిసి బోజనం చేశారు. రాత్రంతా కుటుంబ సభ్యులతో స్థానిక విషయాలపై తెలుసుకున్నారు. శనివారం ఉదయమే లేచి తనవెంట తెచ్చుకున్న వస్తువులనే వినియోగించడం విశేషం. ఇడ్లీ, ఉప్మాతో బ్రేక్‌ఫాస్ట్ చేసారు. అనంతరం సంగుపేట వద్ద ఉన్న ఫంక్షన్ హాలులో ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశానికి వెళుతూ వెళ్లేటప్పుడు తప్పకుండా మిమ్మల్ని కలిసే వెళతానని చెప్పి మీటింగ్ అయి-



పోగానే కేవలం డాక్టర్ కుటుంబ సభ్యులను కలవడానికి 7 కి.మీ వెనక్కి వచ్చి మీరు రెండు రోజుల పాటు నాకు ఇచ్చిన అథిత్యాన్ని మరవలేనని, మిమ్మల్ని ఎప్పటికి గుర్తించుకుంటానని చెప్పి డాక్టర్ వీరన్న, అతని భార్య, బిడ్డను కలిసి హైద్రాబాద్‌కు వెళ్లిపోయారు.

# వాయు కాలుష్యానికి కారణమైన పరిశ్రమలపై పిసిబి విచారణ

## బాధ్యులైన పరిశ్రమలపై చర్యలకు ఆదేశాలు జారి

జిన్నారం మేజర్ న్యూస్:వాయు కాలుష్యాన్ని విడుదల చేస్తూ ప్రజల జీవితాలను చిద్రం చేస్తున్నారని బొల్లారం మున్సిపల్, గడ్డపోతారం మున్సిపల్ కాజిపల్లి పారిశ్రామిక వాడ ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తూ పిసిబి అధికారులకు గతంలో స్థానిక ప్రజలు ఫిర్యాదు చేశారు. విచ్చలవిడిగా వాయు కాలుష్యాన్ని సృష్టిస్తున్న గడ్డపోతారం మున్సిపల్ కాజీపల్లి పారిశ్రామిక వాడలోని ఆరోరా లైఫ్ సైన్సెస్, మైత్రి, బొల్లారం పారిశ్రామిక వాడలోని పలు పరిశ్రమలపై స్థానిక ప్రజల ఫిర్యాదుతో పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ఉన్నతాధికారులు రాష్ట్ర కార్యాలయంలో విచారణ చేపట్టారు. ఈ మేరకు శనివారం ఫిర్యాదు నేపథ్యంలో ఆయా పరిశ్రమల యాజమాన్యాలతో పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ అధికారులు, కార్యదర్శి సమగ్ర విచారణ జరిపారు. ప్రజా జీవనంపై వాయు కాలుష్యపు కాటుకు బాధ్యులైన పరిశ్రమలపై తగిన చర్యలు తీసుకోవాలని రీజినల్ పిసిబి అధికారులకు పిసిబి సభ్య కార్యదర్శి గూగులోతు రవి ఆదేశాలు జారీ చేశారు. మరి ఆ పరిశ్రమలపై స్థానిక పిసిబి అధికారులు ఎలాంటి చర్యలు తీసుకుంటారో వేచి చూడాలి.



# " అమ్మపాలే అమృతం"

## - ముర్రుపాలలో పోషకాలు మెండు

**- పోతపాలతో అనారోగ్య సమస్యలు - వారం రోజుల పాటు అవగాహన సదస్సులు - ప్రారంభమైన తల్లిపాల వారోత్సవాలు**



మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి: అమ్మపాలు అమృతం.. నవజాత శిశువు ఆరోగ్యంగా పెరగడానికి తల్లిపాలు ఎంతగానో దోహదపడతాయి.. ప్రకృతి సిద్ధంగా లభించే పాలు బిడ్డకు ఎంతో మేలు చేస్తాయి.. తల్లి పాలల్లో వివిధ రకాల పోషకాలుంటాయి.. అవి శిశువు పెరుగుదలకు ఉపకరిస్తాయి.. అనారోగ్య సమస్యలు రాకుండా ఉండాలంటే అపోహాలు వీడి తప్పకుండా బిడ్డకు పాలు పట్టించాలి.. పుట్టిన వెంటనే బిడ్డకు గంటలోపు ముర్రుపాలు పట్టిస్తే సహజ రోగ నిరోధక శక్తి కలిగేలా చేస్తాయి.. పోత పాలతో పలు అనారోగ్య సమస్యలు రానున్నాయి.. మెదక్ జిల్లాలో వారం రోజుల పాటు తల్లిపాల వారోత్సవాలను నిర్వహిస్తారు. బిడ్డ పుట్టిన గంటలోపే పాలిచ్చేలా తల్లికి సాయం చేయాలన్నదే తల్లి పాల వారోత్సవాల ఉద్దేశం.. తల్లి పాల వారోత్సవాల్లో భాగంగా వారం రోజుల పాటు ఐసీడీఎస్ ఆధ్వర్యంలో వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తారు. నేడు గర్భిణీలకు పాలిచ్చేతల్లులకు వారి కుటుంబ సభ్యులకు విహెచ్ఎస్ఎన్ డి ద్వారా తల్లిపాల ను ముందస్తుగా ప్రారంభించి బిడ్డ కు 6వ నెల వచ్చేవరకు ఇవ్వవలసిన ఆవశ్యకతను గురించి కుటుంబ సభ్యులకు అవగాహన కల్పింస్తారు. గ్రామ, మండల జిల్లా స్థాయిలలో, జిల్లా ఆసుపత్రులలో, పిహెచ్సి, ప్రైవేట్ ఆసుపత్రులను సందర్శించి, తల్లిపాల ఆవశ్యకతను గురించి తెలిపే గోడ ప్రతులను ప్రదర్శిస్తారు. అంగన్వాడీ కేంద్రం, సబ్ సెంటర్లలో సమావేశాలు నిర్వహింస్తారు.

**అన్నప్రాసన, అవగాహన సదస్సులు..**జిల్లాలో 3న గ్రామ, వార్డు స్థాయిలో చిన్నారులకు అన్నప్రాసనలు నిర్వహింస్తారు. 2సంవత్సరాల వరకు తల్లిపాల ను కొనసాగించడం తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తారు. 5, 6న గృహాసందర్శనల ద్వారా 6నుండి 24 నెలల వయస్సు పిల్లలున్న గృహాలు, 6 నెలల లోపు పిల్లలున్న, కాంప్లిమెంటరీ ఫీడింగ్ ప్రారంభించబడిన పిల్లలున్న లోపపోషణ ఉన్న పిల్లలున్న తల్లిపాలు విధానం, పోషకాహారం అందించే విధానం, ఇటు కుటుంబ సభ్యుల పాత్రపై, వ్యక్తిగత పరిశుభ్రత పై అంగన్ వాడి టీచర్లు అవగాహన కల్పింస్తారు. 7న స్వయం సహాయక బృందాల సభ్యుల సహాయంతో పిల్లల మహిళల శ్రేయస్సుకై వారోత్సవాలలోని అన్నీ అంశాలపై అవగాహన కల్పింస్తారు.

### తల్లిపాల వారోత్సవాలను విజయవంతం చేయాలి

**: హైమావతి.. మెదక్ జిల్లా సంక్షేమ శాఖ అధికారి**

ఆగస్టు 1 నుంచి 7 వరకు జిల్లాలో సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వారం రోజుల పాటు తల్లి పాల వారోత్సవాలను నిర్వహిస్తాం.. అంగన్ వాడి కేంద్రాల్లో తల్లి పాల ఆవశ్యకతపై అవగాహన సదస్సులను నిర్వహిస్తాం. ర్యాలీలు, నిర్వహించి గర్భిణిలు, బాలింతలు పోషక ఆహారం పై అవగాహన.. కల్పించనున్నారు. వ్యక్తి గత పరిశుభ్రత, పరిశుభ్రతపై వివరించనున్నారు.

### ద్విచక్ర వాహానాలు ఢీకొని ఇరువురికి గాయాలు



మద్దూర్/మేజర్ న్యూస్: ద్విచక్ర వాహనాలు ఢీకొని ఇరువురికి గాయాలు అయిన సంఘటన మద్దూరు మండలంలోని లద్నూర్ గ్రామంలో శనివారం చేస్తుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం లద్నూర్ గ్రామానికి చెందిన మహేందర్ (45) సంవత్సరాలు నర్మెట్ట మండల కేంద్రానికి చెందిన కిరణ్ అను వ్యక్తులు ద్విచక్ర వాహనంపై ఎదురెదురుగా వస్తూ ఢీకొన్నట్లు తెలిపారు. ఈ ఘటనలో కిరణ్ అను వ్యక్తికి చేయి విరిగినట్లుగా మహేందర్ అనే వ్యక్తికి రెండు కాళ్లకు తీవ్ర గాయాలైనట్లుగా తెలిపారు. స్థానికులు వెంటనే 108 కి ఫోన్ చేసి సమాచారం అందించడంతో అంబులెన్స్ సిబ్బంది వెంటనే సంఘ టన స్థలానికి చేరుకొని క్షతగాత్రులను అంబులెన్స్ లో జనగామ జిల్లా కేంద్రం లోని ఏరియా ఆసుపత్రికి తరలించి వైద్య చికిత్సలు అందించినట్లు తెలిపారు.

### కేతకి సంగమేశ్వర స్వామి దేవాలయంలో

**4వ తేదీన అఖండ శివ పంచాక్షరి జపం**



సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్ : సంగారెడ్డి లోని పోతిరెడ్డిపల్లి లో గల శ్రీ కేతకి సంగమేశ్వర దేవాలయంలో నాలుగవ తేదీ అనగా సోమవారం ఉదయం 6 గంటల నుండి సూర్యాస్తమయం వరకు అఖండ శివనామ జపం ఆచరించనున్నారు ఉదయం పరమశివునికి అభిషేకం బిల్వార్చన అనంతరం భక్తులచే అఖండ నామస్మరణ జరుపబడుతుందని ఆలయ అర్చకులు నాగరాజు శివకుమార్ తెలియజేశారు ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని దిగ్విజయం చేయగలరని కోరారు.

### 17వ వార్డులో ఇందిరమ్మ గృహాలకు భూమి పూజ



సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : సదాశివపేట పట్టణంలోని 17వ వార్డులో ఇందిరమ్మ గృహాలకు భూమి పూజ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు మునిపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ ఎన్నికల్లో హామీ ఇచ్చిన మేరకు, పేదింటి వారి సొంతకలను నెరవేర్చిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారానే సాధ్యమైంది అన్నారు. లబ్ధిదారులయైన పోల రాధాబాయి కి లబ్ధిదారుల పత్రం ఇవ్వడం జరిగింది.
ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు ప్రసన్న శంకర్ గౌడ్, గుండు రవి, కాంగ్రెస్ నాయకులు హాజీ,రఘు, వసీం,షజ్జి, తుకారం, మధు, యాదగిరి, జావిద్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం కుట్రపూరితంగానే దేవాదాయ శాఖకు అప్పగించింది

## ◆ దేవాదాయశాఖ తక్షణమే విలినాన్ని విరమించుకోవాలి, వెంటనే జీవోను రద్దు చేయాలి
## ◆పట్టణ ప్రజలు భక్తుల విరాళాలతో గత 49 సంవత్సరాల క్రితం నిర్మించుకున్న దేవాలయం : మెదక్ ఎంపీ రఘునందన్ రావు








మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి : ప్రభుత్వం కుట్రపూరితంగానే దేవాదాయ శాఖకు అప్పగించిందని భక్తుల మనోభావాలు దెబ్బ తీసేలా కొదండ రామాలయాన్ని దేవాదాయ శాఖలో విలీనం చేయడం దుర్మార్గమైన చర్య అని మెదక్ ఎంపీ రఘునందన్ రావు మండిపడ్డారు.అఖిలపక్షం ఆధ్వర్యంలో ఉద్యమం ఉధృతం చేస్తామన్నారు. మెదక్ జిల్లా కేంద్రంలోని కొదండ రామాలయాన్ని దేవాదాయ శాఖలో విలినాన్ని నిరసిస్తూ శనివారం రామాలయం ముందు రహదారిపై బిజెపి నాయకులు, భక్తులతో బైటాయించి రాస్తారోకో చేపట్టారు.ఈ సందర్భంగా మెదక్ ఎంపీ రఘునందన్ రావు . మాట్లాడుతూ...పట్టణ ప్రజలు,భక్తుల విరాళాలతో గత 49 సంవత్సరాల క్రితం నిర్మించుకున్న దేవాలయానికి ప్రభుత్వం నేటి వరకు ఎలాంటి సహాయ సహకారాలు అందించ లేదన్నారు. దినదినాభివృద్ధి చెందిన రామాలయంలో ప్రతి సంవత్సరం సీతారాముల కల్యాణం, వేడుకలతో పాటు శ్రావణ మాస తదితర పూజలు భక్తుల సహకారంతో పాటు దేవాలయ కమిటీ ఆద్వర్యంలో ఘనంగా కొనసాగుతున్నాయన్నారు. ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా ఉదయం 7 గంటలకు పోలీసుల బందోబస్తుతో దేవాదాయ శాఖ అధికారులు దొంగల్లా హుండీతో పాటు దర్శసత్రాన్ని సీజు చేయడం సరికాదన్నారు. ఇట్టి ఆలోచనను దేవాదాయశాఖ తక్షణమే విరమించుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం శిధిలావస్థలో గల దేవాలయాలను పట్టించుకోకుండా భక్తుల సహకారంతో అభివృద్ధి చెందిన దేవాలయాలను స్వాదినం చేసుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. కేవలం కక్ష్య సాధింపు చర్యలతోనే శ్రీ కొదండ రామాలయాన్ని విలీనం చేస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వం కుట్ర పూరితంగానే దేవాదాయశాఖకు అప్పగించిందని, దీనిపై న్యాయ పోరాటం చేస్తామన్నారు.రాజకీయ కక్ష్య సాధింపులో భాగంగా భక్తుల మనోభావాలను దెబ్బతీయవద్దని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా బిజెపి మాజీ జిల్లా అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్ కోదండ రామాలయం కమిటీ సభ్యులు బండ నరేందర్ ఎంఎల్ఎన్ రెడ్డి కాశీనాథ్లు పట్టణ వాసులు మరియు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు శరవేగంగా పూర్తయ్యేలా చర్యలు : జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

✦ అంగన్వాడి కేంద్రాలలో ఆటపాటల ద్వారా పూర్వ ప్రాథమిక విద్యా కార్యక్రమాలను నిర్వహించాలి
✦ జిల్లాలో అంగన్వాడీలు, ప్రాథమిక పాఠశాలలు బలోపేతం చేసే దిశగా కృషి
✦ గ్రామంలో పరిసరాల పరిశుభ్రత ఫ్రైడే....డ్రై డే పటిష్టంగా అమలు చేయాలి
రామాయంపేటలో విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్

రామాయంపేట మేజర్ న్యూస్ : రామాయంపేట మండలం దంతేపల్లి గ్రామంలో అంగన్వాడి ప్రాథమిక పాఠశాల ఇందిరమ్మ ఇండ్లు మరియు పరిసరాల పరిశుభ్రతపై పలు సూచనలు చేసిన కలెక్టర్ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు శరవేగంగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవడంతోపాటు అంగన్వాడి కేంద్రాలు ప్రాథమిక పాఠశాల బలోపేతానికి కృషి చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. శనివారం రామాయణపేట మండలంలో సుడిగాలి పర్యటన చేసిన కలెక్టర్ ముందుగా దంతిపల్లి గ్రామంలో ,అంగన్వాడీ సెంటర్ ప్రాథమిక పాఠశాలను తనిఖీ చేశారు అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులకు ఆటపాటల ద్వారా అందుతున్న విద్యా బోధనలను అంగన్వాడీ టీచర్లను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించి, గ్రామాలలో పరిసరాల పరిశుభ్రత ఫ్రైడే ఫ్రైడే కార్యక్రమంపై అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రాథమిక పాఠశాలను.. ఆ తర్వాత అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించి.. చిన్నారులతో కలెక్టర్ కాసేపు ముచ్చటించారు . చిన్నారులను అంగన్వాడి కేంద్రాలకు పంపేందుకు ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని కలెక్టర్ సూచించారు. పిల్లలకు మెనూ ప్రకారం పౌష్టికాహారం అందిస్తూ, ఆటపాటల ద్వారా పూర్వ ప్రాథమిక విద్యా కార్యక్రమాలను నిర్వహించాలని అంగన్వాడి టీచర్ ను ఆదేశించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను పరిశీలించి... లబ్దిదారులు అందరూ ఇంటి నిర్మాణం చేపట్టేలా క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ జరపాలని సూచించారు.
ఇసుక, మొరం ఎక్కడి నుండి తీసుకొస్తున్నారు.. ఏమైన ఇబ్బందులు ఎదురవుతున్నాయా అని లబ్ధిదారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. మేస్త్రి లతో పంచాయతీ సెక్రటరీలు సమావేశాన్ని ఏర్పరచుకొని త్వరగా నిర్మాణాల ప్రక్రియ జరిగేలా చూడాలన్నారు. దశలవారీగా పూర్తి అవుతున్న నిర్మాణాలకు సంబంధించిన ఫోటోలను ఎప్పటికప్పుడు ఆన్లైన్ లో అప్లోడ్ చేయాలని... లబ్ధిదారులకు త్వరగా నగదు జమ అయ్యేలా చూడాలన్నారు. గ్రామాలలో ఫ్రైడే డ్రై డే పటిష్టంగా అమలు కావాలని కలెక్టర్ పళ్ళు సూచనలు చేస్తూ ప్రజలు వ్యక్తిగత శారీరక పరిసరాల పరిశుభ్రతపై దృష్టి సారించాలన్నారు నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకుంటూ దోమలు పుట్టకుండా- కుట్టకుండా చూసుకోవాలన్నారు. సీజనల్ వ్యాధులపై అప్రమత్త త అవసరం అని చెప్పారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.





# నేటి తరానికి క్రమశిక్షణతో కూడిన చదువు అవసరం డాక్టర్ బ్రహ్మం



సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : భవిత కళాశాలలో విద్యార్థులకు డాక్టర్ బ్రహ్మం సార్ చే విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ బ్రహ్మం సార్ విద్యార్థులకు చదువు క్రమశిక్షణ పెద్దవారితో ఎలా ఉండాలో తెలియజేయడం జరిగింది. అలాగే తల్లిదండ్రులు యొక్క గొప్పతనాన్ని విద్యార్థులకు తెలియజేశారు. అలాగే విద్యార్థులు జీవితంలో అత్యున్నత స్థానంలో ఉండాలంటే లక్ష్యంతో ముందుకు సాగాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కరస్పాండెంట్ బాలరాజు, మధుకర్ రెడ్డి, రాజు, భవిత కళాశాల అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# సంగారెడ్డిలో కాంగ్రెస్ నేతలతో ఏఐసీసీ ఇన్చార్జి సమీక్ష



సంగారెడ్డి మేజర్ న్యూస్ : సంగారెడ్డి ప్రభుత్వ అతిథి గృహంలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులతో ఆలిండియా కాంగ్రెస్ కమిటీ (ఏఐసీసీ) రాష్ట్ర ఇన్చార్జి మీనాక్షి నటరాజన్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల కోసం పార్టీ కార్యకర్తలను సిద్ధంగా ఉంచాల్సిన అవసరం ఉందని సూచించారు. కార్యకర్తల్లో చైతన్యం రేపేలా పార్టీ కార్యకలాపాలు సాగాలన్నారు. ఈ సమావేశంలో జిల్లాలో పార్టీ బలోపేతంపై చర్చ జరిగింది. పార్టీ నిర్మాణాన్ని గ్రామస్థాయిలో బలపరిచేందుకు కార్యాచరణలు తీసుకోవాలని నేతలు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి మరియు జిల్లా ఇన్చార్జి వివేక్ వెంకటస్వామి, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, టీజీఐసీసీ చైర్పర్సన్ నిర్మలారెడ్డి, మాజీ ఎమ్మెల్యే టూర్పు జగ్గారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మండల క్రీడలకు నిధుల పెంపు అవసరం



సంగారెడ్డి మేజర్ న్యూస్: స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన వ్యాయామ ఉపాధ్యాయుల సమావేశం ఉత్సాహభరితంగా జరిగింది. ఈ సమావేశంలో మండల స్థాయిలో క్రీడా పోటీల నిర్వహణకు సరిపడా నిధుల లభ్యతపై ఉపాధ్యాయులు ఆవేదన వ్యక్తం చేశారు.గత క్రీడా సంవత్సరంలో (2024%-%25) కేవలం రూ.10,000/- మాత్రమే మంజూరయ్యిందని, ఈ నిధి క్రీడల నిర్వహణకు మరియు బహుమతుల కొనుగోలుకు సరిపోవడం లేదని వారు అభిప్రాయపడ్డారు. క్రీడా కార్యక్రమాలు మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు కొత్త క్రీడా సంవత్సరానికి (2025%-%26) రూ.20,000/- నిధులు మంజూరు చేయాల్సిన అవసరం ఉందని సమావేశంలో తీర్మానించబడింది.ఈ మేరకు జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్. వెంకటేశ్వర్లు కు అధికారికంగా వినతిపత్రం అందజేయబడినట్లు వ్యాయామ ఉపాధ్యాయుల సంఘం జిల్లా అధ్యక్షుడు ఎం. సుభాష్ గౌడ్, ప్రధాన కార్యదర్శి ఎన్. రమేష్, మహిళా ప్రధాన కార్యదర్శి కె. శివకుమారి, గౌరవ అధ్యక్షుడు ఎస్. రామకృష్ణ, కోశాధికారి కె. రాజా గౌడ్ పేర్కొన్నారు.

# బతికుండగానే డెత్ సర్టిఫికెట్ సృష్టించి పట్టా మార్పిడి

మద్దూర్/దూల్మిట్ట,మేజర్ న్యూస్: బతికుండగానే డెత్ సర్టిఫికెట్ సృష్టించి పట్టా మార్పిడి చేయించుకున్న సంఘటన ధూళిమిట్ట మండలంలోని కూటిగల్ గ్రామంలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. బాధితుడు తుషాలపురం మొండయ్య తెలిపిన వివరాల ప్రకారం తనకు భార్య పద్మ, కూతురు రమ్య, కుమారులు రామ్ కిరణ్, సాయి కిరణ్ లు ఉన్నట్లు తెలిపారు. తాను గత కొన్ని ఏండ్లుగా బతుకుతెరువు కోసం హైదరాబాదులోని అమీన్పూర్ కు వెళ్లి బట్టలు ఇస్త్రీరి చేసుకుంటూ తన కుటుంబాన్ని పోషించుకుంటూ జీవనం కొనసాగిస్తున్నానని అన్నారు. ఈ సమయంలో గ్రామానికి చెందిన తన పెదనాన్న కుమారుడైన తుషాలపురం రాములు 14-08-2024 రోజున తాను చనిపోయినట్టుగా అతని పేరు మీద ఉన్న 1-5.50 గుంటల భూమిని తప్పుడు రికార్డులు సమర్పించి సక్సేషన్ లో పట్టా మార్పిడి చేయించుకున్నట్లు బాధితుడు మొండయ్య తెలిపారు. ఈ విషయం ఇటీవల జరిగిన భూభారతి గ్రామసభలో తన కుమారుడు రామ్ కిరణ్ తమ భూమి వివరాలను 1బి లో చెక్ చేయగా వారసత్వంగా వచ్చిన 2-13 గుంతల భూమి నుండి 196/ఎ/3 సర్వే నంబర్ లో 25 గుంటలు188/ఎ5 సర్వే నంబర్ లో0.20.50 గుంటల భూమిని మొత్తం1-05.50 గుంటల భూమి వివరాలు కనిపించకపోవడంతో తన కుమారుడు తమకు ఉండాల్సిన భూమిలో భూమి వివరాలు మాయమయ్యాయని తనకు తెలిపినట్లు ఆయన తెలిపారు. ఈ విషయంపై మొండయ్య దూల్మిట్ట తహసిల్దార్ కార్యాలయంలో సమాచార హక్కు చట్టం ద్వారా తహసిల్దారును వివరాలు కోరినట్లు తెలిపారు. తమ కోరిన వివరాల లో సక్సేషన్ లో తుషాలపురం రాములకు పట్టా మారినట్లు వివరాలు వెల్లడయ్యాయని ఆయన తెలిపారు. రాములు నుంచి అతని భార్య పోషవ్వకు 20 గుంటల భూమి గిఫ్ట్ ద్వారా పట్టా మారినట్లు రికార్డులలో తేలింది. పట్టా మార్పిడి చేసే సమయంలో మరణ ధ్రువీకరణ పత్రం, వారసుల ధ్రువీకరణ పత్రం, పట్టా పాస్ బుక్, ఆధార్ కార్డు, అప్లికేషన్ తో పాటు ప్రభుత్వ నిబంధన



ప్రకారం పి అండ్ స్టాంప్ సబ్మిట్ చేయాల్సి ఉంటుంది. మొండయ్య పట్ల తహసిల్దార్ డెత్ సర్టిఫికెట్ అప్లోడ్ అని మాత్రం చూపించడం జరిగింది. సక్సేషన్ సమయంలో 50 ఏళ్ల మొండయ్యకు 70 ఏళ్ల రాములు కుమారునిగా రికార్డులలో చూపించినట్లు ఆయన తెలిపారు. అప్పుడు రికార్డులతో బతికున్న వ్యక్తి పేరు మీద భూమిని ఇతరులకు పట్టా మార్పిడి చేసిన అప్పుడు ఉన్న తహసిల్దార్, పట్టా చేయించుకున్న వ్యక్తి, ఎందుకు సాక్షులుగా ఉన్న వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని1-8-2025 శుక్రవారం రోజున మొండయ్య మద్దూర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ విషయంపై మద్దూర్ ఎస్సై షేక్ మహబూబ్ ను వివరణ కోరగా మొండయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

# జనగామ జిల్లాకు సర్దార్ సర్వాయి పాపన్న పేరు పెట్టాలి

## : తెలంగాణ కల్లు గీత కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి బూడిద గోపి డిమాండ్

చేర్యాల మేజర్ న్యూస్: కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు మేనిఫెస్టోలో జనగామను సర్దార్ సర్వాయి పాపన్న జిల్లాగా పేరు పెడతామని హామీ ఇచ్చిం మర్చిందని,మొదటి అసెంబ్లీ సమావేశాల్లోనే తీర్మానం చేసి జనగామ ను పాపన్న జిల్లాగా ప్రకటించకుండా జాప్యం చేయడు ఎందుకనీ అయన నిలదీశారు, తక్షణమే సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వరకు జనగామ జిల్లాను పాపన్న జిల్లాగా ప్రకటించాలి అన్నారు, ఈరోజు తెలంగాణ కల్లు గీత కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా చేర్యాల మండలం లోని అర్జున్ పట్ల గ్రామ కమిటీ ఆధ్వర్యంలో అమరుల యాదిలో సామాజిక చైతన్య యాత్ర ను జెండా ఊపి ప్రారంభించారు, అనంతరం ఆయన మాట్లాడుతూ కల్లు గీత కార్మికుల హక్కుల కోసం పోరాడి అమరులైన వారిని గుర్తు చేసుకుంటూ గీత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చేందుకు ఆగస్టు 2 నుండి బొలగాని పుల్లయ్య వర్ధంతి రోజు ప్రారంభమై, సర్దార్ సర్వాయి పాపన్న జయంతి రోజు 18న ముగింపు చేస్తామని, ఈ యాత్రలో గీతా కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొనాలని ఆయన విజ్ఞప్తి చేశారు. కల్లు గీత కార్మికులను సంఘటితం చేసేందుకు (1957 )లో 67 సంవత్సరాల క్రితమే తమ సంఘం ఏర్పాటు చేసుకున్నమని ఆయన తెలిపారు. కామ్రేడ్ ధర్మం అధ్యక్షుడు తోట్ల మాల్సూర్ బైరు మల్లయ్య దేశిని చిన్న మల్లయ్య, అంబటి సత్యనారాయణ,గుడాల చంద్రయ్య, మేరిండ్ల శ్రీనివాస్ తదితర నాయకుల స్ఫూర్తితో గీత కార్మికుల హక్కుల కోసం పోరాటాలు చేస్తున్నామని అన్నారు. సొసైటీల లో ,%ఖీ% ఏర్పాటు చెట్టుపై గీత కార్మికులకే హక్కు ,ఎక్స్గ్రేసియా పెన్షన్ తదితర హక్కులు సాధించుకోవడం జరిగిందన్నారు. కల్లు గీత వృత్తిపై లక్షలాది మంది ఆధారపడి జీవిస్తుంటే,ప్రభుత్వం కార్పొరేటర్ సంస్థలు పెట్టుబడిదారులు తమ స్వ లాభాల కోసం పెట్టుకూడదని కోసం తంసప్, లిక్కర్ ,కోకో కోల, లాంటి తదితర శీతల పానీయాలను మార్కెట్లోకి విపరీతంగా తీసుకురావడం వల్ల కల్లు గీత వృత్తి దెబ్బతింటుదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం తమ ఖజనా నింపుకోవడానికి బహుళ జాతి సంస్థలకు ప్రోత్సాకాలు కల్పిస్తూ కల్లు గీత కార్మికుల ఉపాధి గురించి ఆలోచించడం లేదని అన్నారు, తెలంగాణ




రాష్ట్రంలో ప్రకృతి సంపద ఒక కోటి తాటి ,ఈత చెట్లు ఉన్నాయని కల్లు తో తోపాటు నీరా, తాటి ఉత్పత్తులు తయారుచేసి ఉపాధి కల్పించవచ్చని ఆయన తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం తన ఎన్నికల ప్రచారంలో భాగంగాకల్లు గీత కార్మికులకు అనేక హామీలు ఇచ్చిందని అందులో ముఖ్యంగా పెన్షన్ ₹4000 ఇస్తామని, ఎక్సగ్రేసియా 10 లక్షలకు పెంచుతామని, ప్రతి సొసైటీ ఐదేకరాల ప్రభుత్వ భూమి ఇస్తామని, తాటి ఈత ఉత్పత్తుల పరిశ్రమను అభివృద్ధి చేస్తామని, ట్యాంకు బండ్ పై పాపన్న విగ్రహం ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చిందని ఆయన గుర్తు చేశారు.అలాగే ప్రమాదాల నివారణకు వృత్తి చేసే గీత కార్మికులందరికీ సేఫ్టీ కిట్లు ఇవ్వాలని, పెండింగ్ ఎక్స్ గ్రేషియా డబ్బులు 12 కోట్ల 94 లక్షల రూపాయలు వెంటనే విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. పై డిమాండ్ల ను పరిష్కరించే వరకు కల్లు గీత కార్మికులందరికీ జిల్లా వ్యాప్తంగా ఏకం చేసి ప్రజా ఉద్యమాలు నిర్మించి తమ హక్కుల సాధన కోసం పోరాటాలు చేస్తామని ఆయన హెచ్చరించారు ఈ కార్యక్రమంలో కల్లు గీత కార్మిక సంఘం సిద్దిపేట జిల్లా కార్యదర్శి బండకింది అరుణ్, రాష్ట్ర కమిటీ సభ్యులు అనగొని నర్సింలు, సొసైటీ అధ్యక్షులు గొల్లపల్లి చంద్రమౌళి, జిల్లా ఉపాధ్యక్షులు తాళ్లపల్లి నర్సింలు,లింగం,శ్రీహరి,సురేష్,మహేష్, లింగాల బాలయ్య, బాల్ రాజు,తదితరులు పాల్గొన్నారు

# రెగ్యులర్ సర్వేయర్ ను నియమించాలి

## : తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి గొర్రె శ్రీనివాస్



చేర్యాల మేజర్ న్యూస్ : సిద్దిపేట జిల్లా చేర్యాల మండలం పెద్ద రెవెన్యూ కలిగి 20 గ్రామపంచాయతీలో ను మరియు చేర్యాల మున్సిపల్ పరిధిలోను రైతుల భూములు కొలతలు చేసేందుకు ప్రభుత్వ రెగ్యులర్ సర్వేయర్ లేకపోవడంతో రైతులకు ఇబ్బందులు కలుగుతున్నాయని భూ వివాదాలు పెద్ద సంఖ్యలో పరిష్కారం కాకుండా పోతున్నాయని వెంటనే రెగ్యులర్ సర్వేను నియమించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి గొర్రె శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం రోజున స్థానిక తహసిల్దార్ దిలీప్ నాయక్ గారికి తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో మెమొరండాన్ని సమర్పించడం జరిగింది. అనంతరం గొర్రె శ్రీనివాస్ మాట్లాడుతూ చేర్యాల మండలంలో భూమి కొలతలకు సంబంధించిన దరఖాస్తులు వందల సంఖ్యలో పెండింగ్ లో ఉన్నాయని వీటన్నింటిని పరిష్కరించడం కోసం మండలంలో రెగ్యులర్ భూమి కొలతలకు సంబంధించిన సర్వే లేకపోవడం చేత రైతుల సమస్యలు పరిష్కారం కాకుండా ఉంటున్నాయని వారానికి రెండు రోజులు విధులు నిర్వహించే సర్వేర్ ప్రస్తుతం ఉండడం వల్ల చేర్యాల మండలం రైతుల సమస్యలు పరిష్కారం కాకుండా పెండింగ్లో ఉంటున్నాయని వెంటనే ప్రభుత్వం స్పందించి చేర్యాల మండలానికి పూర్తిస్థాయిలో పనిచేసే రెగ్యులర్ సర్వే ను నియమించాలని ఈ సమస్యను ప్రభుత్వం పట్టించుకోకపోతే మండలంలో రైతుల సమస్యలు పరిష్కారం కాకుండా పెండింగ్లో ఉంటున్నాయని దీని ద్వారా రైతులకు నష్టం కలిగే పరిస్థితులు ఉన్నాయని వెంటనే సంబంధిత ప్రభుత్వ అధికారులు ఈ సమస్యను దృష్టిలో ఉంచుకొని వెంటనే రెగ్యులర్ సర్వేను చేర్యాల మండలానికి కేటాయించాలని రైతుల సమస్యల పరిష్కారానికి తోడ్పడాలని విజ్ఞప్తి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు గుండ్ర రవీందర్, కమిటీ సభ్యులు గర్నపల్లి చంద్రం, పొన్నబోయిన సిద్ధులు, పర్వతం మల్లయ్య, బండారి కరుణాకర్, ముద్దాల యాదగిరి, వడ్లకొండ సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# సునీతా లక్ష్మారెడ్డి కాలనీలో

## అండర్ డ్రైనేజీ నిర్మాణ పనులు

### : మాజీ కౌన్సిలర్ లతా రమేష్ యాదవ్



నర్సాపూర్ సూర్యా మెజర్ న్యూస్ : నర్సాపూర్ మున్సిపల్ రెండవ వార్డు సునీత లక్ష్మారెడ్డి కాలనీలో, మాజీ కౌన్సిలర్ లతా రమేష్ యాదవ్ తన సొంత నిధులతో శనివారం అండర్ డ్రైనేజీ నిర్మాణ పనులను చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కాలనీ అభివృద్ధి కోసం నిరంతరం పనిచేస్తూ ప్రజల సమస్యలు తీర్చేందుకు తన వంతుగా కృషి చేస్తానని రమేష్ యాదవ్ అన్నారు. కాలనీ ప్రజల సౌకర్యార్థం 80 మీటర్ల అండర్ డ్రైనేజీ నిర్మాణ పనులు ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆయన అన్నారు.

# ఘనంగా తల్లిపాల వారోత్సవాలు

## : తల్లిపాలతోనే ఆరోగ్యం ప్రధానోపాధ్యాయులు టి కిషన్

చేర్యాల మండల పరిధిలోని పోతిరెడ్డిపల్లి గ్రామంలో అంగన్వాడి కేంద్రంలో ఘనంగా, తల్లిపాల వారోత్సవాలు అంగన్వాడి టీచర్లు కత్తుల అండాలు, గర్నపల్లి ఉపేంద్రలు జరిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు టి కిషన్ హాజరై ఈ సందర్భంగా మాట్లాడుతూ. తల్లిపాలతో చిన్నారులు ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. చిన్నారులు తప్పనిసరిగా ముర్రపాలు శిశువు జన్మించిన గంటలోపు బిడ్డకు ముర్రపాలు పట్టాలని అని అన్నారు. అలాగే తల్లులు పిల్లలకు కచ్చితంగా రెండు సంవత్సరాల వరకు తల్లిపాలు పిల్లలకు అందించాలని సూచించారు. పిల్లలకు తల్లిపాలు ఇవ్వకపోవడం వల్ల నీళ్ల విరోచనాలు, నిమోనియా, శ్వాసకోస జబ్బులతో అనారోగ్య పాల అవతారని అని అన్నారు. బాలింతలు, గర్భిణీలు తీసుకునే ఆహారంలో ఐరన్, కాలుష్యం పదార్థాలు ఉండేలా తినాలని సూచించారు. గర్భిణీ స్త్రీలు, బాలింతలు అంగన్వాడి కేంద్రాలకు వెళ్లి పౌష్టికమైన ఆహారాన్ని తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్లు, గర్భిణీ స్త్రీలు, బాలింతలు, పిల్లల తల్లులు తదితరులు పాల్గొన్నారు.



# వట్టిపల్లి మండలం ,నాగులపల్లి గ్రామంలో ,మంత్రులు దామోదర రాజనర్సింహ ,శ్రీమతి కొండ సురేఖ , చిత్రపటాలకు పాలాభిషేకం

వట్టిపల్లి. సూర్య మేజర్ న్యూస్ : వట్టిపల్లి మండలం నాగులపల్లి గ్రామంలో, శిథిలావస్థకు చేరుకున్న హనుమాన్ మందిరం ను ,పునర్ నిర్మించుటకు, గ్రామ పెద్దలు ప్రజలు నిర్ణయించినారు. అట్టి గుడి నిర్మాణానికి ఆరోగ్య శాఖ మంత్రి,దామోదర్ రాజనర్సింహ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి, శ్రీమతి కొండ సురేఖ గారి ద్వారా 50 లక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగినది. గుడి నిర్మాణానికి 50 లక్షల రూపాయలు మంజూరు చేసినందుకు మంత్రి దామోదర రాజనర్సింహ గారికి, శ్రీమతి కొండ సురేఖ గారికి, ధన్యవాదములు తెలుపుతూ ,వారి చిత్రపటాలకు పాలాభిషేకం చేసినారు .ఇట్టి కార్యక్రమంలో టిపిసిసి ఉపాధ్యక్షులు పి ,సంగమేశ్వర్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు రమేష్ జోషి, ఆత్మ కమిటీ చైర్మన్ కచూర్ రావు, గ్రామ అధ్యక్షులు పి.చంద్రారెడ్డి గ్రామ పెద్దలు ,ప్రజలు పాల్గొన్నారు.



## రాయికోడ్ లో పంచాయతీ కార్యదర్శులు,ఫీల్డ్ అసిస్టెంట్లతో సమన్వయ సమావేశం

రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్ వివిధ గ్రామాల్లో ఉన్న ప్రతిఒక్కరికి వంద రోజుల పని కల్పించాలనే ఉదేశ్యంతో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో భాగంగా ఆర్థిక సంవత్సరం 2024-2025 లో జరిగిన పని వివరాలు,ఖర్చులు జరిగిన పనుల స్థితి పై పది రోజులు నిర్వహించే సామాజిక తనిఖీలలో భాగంగా సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండల కేంద్రంలో భాగంగా శనివారం నాడు పంచాయతీ కార్యదర్శులు,ఫీల్డ్ అసిస్టెంట్లతో సోషల్ ఆడిట్ బృందం సమన్వయ సమావేశం నిర్వహించడం జరిగింది,సోషల్ ఆడిట్ బృందం వారికి కేటాయించిన గ్రామాల్లో తనిఖీలు నిర్వహించి చివరి రోజు మండల కేంద్రం లో ఓపెన్ ఫోరం ప్రజా దర్బార్ నిర్వహించనున్నారు. ఈ యొక్క కార్యక్రమంలో ఎంపీడీఓ ఎంఎం షరీఫ్,ఎపిఓ రమేష్,ఈసీ విష్ణు,టెక్నికల్ అసిస్టెంట్ లు



మురళి,తుకప్పు,వరప్రసాద్,పవన్, వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, మరియు ఫీల్డ్ అసిస్టెంట్ లు,స్టేట్ రిసోర్స్ పర్సన్ రాఘవరావు,సోషల్ ఆడిట్ బృందం తదితరులు పాల్గొన్నారు.

# కల్లుగీత కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలి

**- కల్లుగీత సొసైటీలకు ఈత చెట్ల పెంపకానికి భూములు ఇవ్వాలి - కాంగ్రెస్ పార్టీ గౌడ్స్ కు ఎన్నికలలో ఇచ్చిన హామీలను అమలు చేయాలి - అమరవీరులు యాథిలో గీతన్నల సామాజిక చైతన్య యాత్ర లో జిల్లా ప్రధాన కార్యదర్శి కార్యదర్శి రమేష్ గౌడ్**

కొండాపూర్ మేజర్ న్యూస్ : కొండాపూర్ మండలం గొల్లపల్లి గ్రామంలో. కల్లుగీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఆగస్టు రెండు నుండి 18 వరకు జిల్లా వ్యాపితంగా నిర్వహిస్తున్న అమరవీరులయాదిలో గీతన్నల సామాజిక చైతన్య యాత్రను ప్రారంభించారు . సర్దార్ సర్వాయి పాపన్న, మహాత్మ జ్యోతిరావు పూలే, చాకలి ఐలమ్మ విగ్రహాలకు పూలమాలలు వేసి, అక్కడనుండి బైక్ ర్యాలీ మల్కాపూర్ చౌరస్తా వరకు నిర్వహించారు యాత్ర కల్లుగీత కార్మిక సంఘం సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు %చీ% ఆశన్న గౌడ్ , జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్ గౌడ్ హాజరై మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ఈత తాటి చెట్ల పెంపకం కు ప్రతి కల్లుగీత సొసైటీలకు ఐదు ఎకరాల ప్రభుత్వ భూమి ఇవ్వాలని వాటి సంరక్షణ కోసం డ్రిప్పు బోరు మంజూరు చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 20 నెలలు గడుస్తున్న గీత కార్మికులకు గౌడ కులస్తులకు ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదని వెంటనే హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు, కొండాపూర్ మండలం ముని దేవునిపల్లి. మాందాపూర్ అలియాబాద్ గ్రామాలలో వందల ఎకరాల ప్రభుత్వ భూమి ఉన్న కల్లుగీత సొసైటీలకు ఎందుకు ఇవ్వడం లేదని భూమిని బడా కాంట్రాక్టర్లకు ప్రైవేట్ కంపెనీలకు అప్పజెప్పడం కోసం ప్రభుత్వం ప్రయత్నిస్తుందని అన్నారు. భూమిని జిల్లాలో ఉన్న అన్ని సొసైటీలకు ఈత తాటి చెట్ల పెంపకం కోసం జీవో 560 ప్రకారం ప్రతి సొసైటీకి ఐదు ఎకరాల చొప్పున ఇవ్వాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఆగస్టు 2 నుండి 18 వరకు అమరుల యాదిలో గీతన్న సామాజిక చైతన్య యాత్ర.

**కల్లుగీత కార్మికుల హక్కుల కోసం పోరాడి** అమరులైన వారిని గుర్తు చేసుకుంటూ గౌడ, గీత కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సంగారెడ్డి జిల్లాలో సామాజిక చైతన్య యాత్ర

రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ఆగస్టు 2 న బొల్లగాని పుల్లయ్య వర్ధంతి రోజు గొల్లపల్లి గ్రామంలో ప్రారంభమైన యాత్ర జిల్లా వ్యాపితంగా తిరుగుతూ సర్దార్ సర్వాయి పాపన్న జయంతి రోజు 18 న సంగారెడ్డిలో యాత్ర ముగుస్తుంది అన్నారు జిల్లాలోని గౌడ, కల్లుగీత కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని యాత్రను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు

కల్లుగీత కార్మికులను సంఘటితం చేసేందుకు 1957 లోనే 67 సంవత్సరాల క్రితమే సంఘం ఏర్పాటు చేసుకున్నామన్నారు. కామ్రేడ్ ధర్మ బిక్షం, తొట్ల మల్సూర్ , బైరు మల్లయ్య, దేశిని చిన్న మల్లయ్య తదితర నాయకుల నాయకత్వంలో సొసైటీ, టిఎఫ్ టీల ఏర్పాటు , చెట్టుపై గీత కార్మికునికె హక్కు ఎక్సిగ్రేషియా, పెన్షన్ తదితర సాధించుకోవడం జరిగింది. కల్లుగీత వృత్తి పై లక్షలాదిమంది ఆధారపడి జీవిస్తుంటే కార్పొరేట్ సంస్థలు, పెట్టుబడుదారులు తమలాభాల కోసం లిక్కర్, థమ్స్ అప్ కోకో కోలా లాంటి శీతల పానీయాలు విపరీతంగా తీసుకురావడం వల్ల వృత్తి దెబ్బతింటుంది. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తమ ఖజానా నింపుకోవడానికి వీరికే ప్రోత్సాహం కల్పిస్తున్నారు.



ఫలితంగా గీత కార్మికులు ఉపాధి కోల్పోయి రోజు కూలీలుగా మారిపోతున్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రకృతి సంపద ఒక కోటి తాటి ఈత చెట్లు ఉన్నాయి. కల్లు తో పాటు నీరా మరియు తాటి ఈత ఉత్పత్తులు తయారుచేసి ఉపాధి కల్పించవచ్చు. రాష్ట్ర ప్రభుత్వము ప్రత్యేక ప్రణాళిక రూపొందించి వీరి అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు పెన్షన్ 4 వేలకు, ఎక్స్ గ్రేషియా 10 లక్షల కు పెంపు, సొసైటీ కి 5 ఎకరాల భూమి, నీరా తాటి ఈత ఉత్పత్తుల పరిశ్రమ అభివృద్ధి, ట్యాంక్ బండ్ పై పాపన్న విగ్రహం ఏర్పాటు, జనగామ జిల్లాకు పాపన్న పేరు పెడతామని ఇచ్చిన తదితర హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు.

ప్రమాదాల నివారణకు వృత్తి చేసే గీత కార్మికులందరికీ సేఫ్టీ కిట్టు ఇవ్వాలని, పెండింగ్ ఎక్స్ గ్రేషియా డబ్బులు 12 కోట్ల 94 లక్షల రూపాయలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. యాదాద్రి భువనగిరి జిల్లా నందనంలోని నీరా మరియు తాటి ఈత ఉత్పత్తుల పరిశ్రమ ప్రారంభించాలని, హైదరాబాదులోని నీరా కేఫ్ ను టెండర్ వేసి వచ్చిన ఆదాయంతో గీత కార్మికుల సంక్షేమానికి ఖర్చు చేయాలని అన్నారు.

ఈ యాత్రల సందర్భంగా ప్రమాద నివారణకు తీసుకోవలసిన చర్యలు, కాటమయ్య రక్షణ కవచం ప్రాధాన్యత, ఆరోగ్య సంరక్షణ , స్ఫూర్తిదాతల జీవిత విశేషాలు తదితర అంశాలపై అవగాహన కల్పిస్తామన్నారు. అమరవీరుల స్ఫూర్తితో రాబోయే రోజులలో కల్లుగీత వృత్తి రక్షణ కోసం గీతకార్మికుల ఉపాధి కోసం గౌడ కులస్తుల సంక్షేమం కోసం ఉద్యమిస్తామని ఈ ఉద్యమంలో గౌడ సోదరులు గీతా కార్మికులు గౌడ ప్రజా ప్రతినిధులు అందరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు లిఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఆశన్న గౌడ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ రమేష్ గౌడ్ జిల్లా కమిటీ సభ్యులు శ్రీనివాస్ గౌడ్, కృష్ణ గౌడ్, నాగరాజు గౌడ్ రామా గౌడ్ వెంకటేశం గౌడ్ కుమార్ గౌడ్, మల్కాపూర్ టిటిసిఎస్ అధ్యక్షులు ప్రభాకర్ గౌడ్, గొల్లపల్లి టిటిసిఎస్ అధ్యక్షులు అనంతయ్య గౌడ్ బాలా గౌడ్ రామకృష్ణ గౌడ్ వెంకటేశం గౌడ్ నరేందర్ గౌడ్ రవి గౌడ్, నరసింహ గౌడ్ అనంతరం గౌడ్ వెంకటయ్య గౌడ్ నరేష్ గౌడ్ కృష్ణ గౌడ్ కిరణ్ గౌడ్ రమేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## మీడియా మిత్రులకు వివాహ ఆహ్వాన పత్రిక : టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి



కొండాపూర్ మండలంలోని మీడియా మిత్రులకు జయరెడ్డి వివాహ ఆహ్వాన పత్రికలు అందజేశారు. టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి టి జి ఐ ఐ సి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి కూతురు జయరెడ్డి వివాహ ఆహ్వాన పత్రికలను ఆత్మ కమిటీ చైర్మన్ వై.ప్రభు, సీనియర్ నాయకులు నర్సింహారెడ్డి నర్సింలు స్వయంగా అందించారు. వివాహ మహోత్సవంలో అందరూ పాల్గొని ఆశీర్వదించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మీడియా మిత్రులు. యూత్ యూత్ ప్రెసిడెంట్ అశోక్. ఆత్మ కమిటీ డైరెక్టర్ రాజు.గోపాల్ .రాజు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామి దేవాలయంలో ఘనంగా మహా పడిపూజ

సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : శనివారం సాయంత్రం అయ్యప్ప స్వామి వారి దేవాలయంలో ఘనంగా మహా పడిపూజ కార్యక్రమం



నిర్వహించారు అర్చకుల వేదమంత్రాలు గురుస్వాముల గానామృతంతో ఆలయ వీధులు మారుమ్రోగాయి అనంతరం మహాపడి వెలిగించారు.

అనంతరం తీర్థప్రసాదాలు అల్పాహార వితరణ జరిగింది ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్ లో కమాండ్ కంట్రోల్ ప్రారంభించిన : మెదక్ జిల్లా ఎస్పీ శ్రీనివాస్

మెదక్ మేజర్ న్యూస్ : తూప్రాన్ పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన పోలీస్ కమాండ్ కంట్రోల్ రూమ్ ను శనివారం మెదక్ జిల్లా ఎస్పీ డి.వి శ్రీనివాసులు



లాంఛనంగా ప్రారంభించారు. ముందుగా ఎస్పీకి పుష్ప గుచ్ఛం ఇచ్చి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎస్పీ శ్రీనివాస్ మాట్లాడుతూ కేసులను త్వరితగతిన పరిష్కరించడానికి సి.సి కెమెరాలు ఎంతో దోహదపడతాయని తెలిపారు. జ్యువలరీ షాపు వద్ద, అలాగే బడులు, గుడులు, వ్యాపార, వాణిజ్య సంస్థలు, ప్రతి చోటా విధిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. సీసీ కెమెరాల ఏర్పాటుతో అనైతిక, అసాంఘిక కార్యక్రమాలు, నేర ప్రవృత్తులను అరికట్టేందుకు ఉపయోగ పడుతుందని తెలిపారు. గంజాయి, మట్టిపదార్థాలు సరఫరా, క్రయ విక్రయాల పై నిఘా కోసం ఒక ఎస్ ఐ సిబ్బంది తో ఒక టీం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రాంగ్ రూట్ లో వాహనాలు నడపడం మూలంగానే యాక్సిడెంట్ లు జరిగినట్లు నిర్ధారించి ఈ టీమ్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రాంగ్ రూట్ లో వెళితే ఒక వెయ్యి రూపాయలు జరిమాన వేసి చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. ప్రతి సర్కిల్ పరిధిలో 5 నైట్ పెట్రోలింగ్ టీమ్ లు ఏర్పాటు చేసి 24 x 7 అందుబాటులో ఉన్నాయి అని అన్నారు. ప్రతి నెల రెండు సార్లు కాటన్ సెర్చ్ జరిపి అసాంఘిక శక్తుల ఆట కట్టిస్తామని తెలిపారు. విజిబుల్ గా ప్రతి రోజు సాయంత్రం 5 నుంచి 7 వరకు రెండు గంటల పాటు వాహనాలు తనిఖీ చేసి అక్రమ రవాణా అరికట్టేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఇందుకు సహకరించిన తూప్రాన్ మున్సిపల్ కమిషనర్ పాతూరి గణేష్ రెడ్డి ని శాలువాతో సన్మానించి సత్కరించారు. విలేజీ ఇంచార్జి పోలీస్ కానిస్టేబుళ్లకు డైరీ లు అందజేశారు. అలాగే సెల్ ఫోన్లు పోగొట్టుకున్న వారికి రికవరి చేసిన ఫోన్ లను అందజేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ మహేందర్, తూప్రాన్ మున్సిపల్ కమిషనర్ పాతూరి గణేష్ రెడ్డి, తూప్రాన్ డీఎస్పీ నరేందర్ గౌడ్, సిఐ లు రంగ కృష్ణ, వెంకటరాజు గౌడ్, జోయెల్, తూప్రాన్ ఎస్ ఐ శివానందం, మనోహర బాద్ ఎస్ ఐ సుభాష్ గౌడ్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రాజెక్టుల పేరుతో కేసీఆర్ లక్షల కోట్ల అవినీతి
# గెలుపు గుర్రాలకే ప్రాధాన్యత
# – పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్‌గౌడ్

***( మొదటి పేజి తరువాయి )***ఈ ఫార్ములా కారు రేసులో కేటీఆర్ అడ్డంగా దొరికాడని, ప్రభుత్వ సోమ్ము తిన్నది ఏవరైనా కక్కాల్సిందేనన్నారు. ప్రతిపక్షాలు చేసిన కుట్రల వలన ఇతర పార్టీల ఎమ్మెల్యేలను పార్టీలోకి తీసుకొవాల్సి వచ్చిందని, ఆ నియోజకవర్గాల్లో కొంత మేరకు ఇబ్బందులున్నాయన్నారు. కాంగ్రెస పార్టీలో ఉండడం కొత్తేమి కాదని, ఎన్ని గ్రూపులున్నా పార్టీ నిర్ణయానికి కార్యకర్తలు, నాయకులు ఒక్కటై పార్టీ గెలుపు కోసం పాటుపడాలన్నారు. గ్రూపుల వలన పార్టీకి నష్టం జరగకుండా చూసుకునే బాధ్యత మాదేనన్నారు.పీసీసీ కార్యవర్గ కూర్పులో 85 శాతం పాతవారికి...15 శాతం కొత్తవారికి అవకాశాలు కల్పించామని, పార్టీలో పాత నీరుతో పాటు కొత్త నీరు కూడా ఉండాని, పాత,కొత్త కలయికతో పార్టీ పటిష్టంగా ఉంటుందన్నారు. పార్టీ కోసం కష్టపడిన వారికి తగిన గుర్తింపు ఉంటుందన్నారు. కార్యకర్తలు లేకుంటే ప్రభుత్వమే లేదన్నారు. కేసీఆర్ చేతగాని తనంవల్లనే బనకచర్ల ప్రాజెక్టు చేపడితే, తాము కేంద్రానికి ఫిర్యాదు చేసి అడ్డుకున్నామన్నారు. రాష్ట్రాన్ని రూ.8 లక్షల కోట్ల అప్పుల కుప్పగా మార్చారని, నెలకు రూ.18 వేల కోట్ల ఆదాయం వస్తే, ఇందులో రూ.6500 కోట్ల వడ్డీని చెల్లిస్తున్నామని, కానీ ఆర్థికపరమైన ఇబ్బందులున్నా సంక్షేమ పథకాలను మాత్రం ఆపడం లేదన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సీ.దామోదర్ రాజనర్సింహ, ఎంపీ సురేష్ షేట్కార్, పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి, ఎమ్మెల్యే సంజీవరెడ్డి, మాజీ మంత్రి చంద్రశేఖర్, రాజనర్సింహ పౌండేషన్ చైర్ పర్సన్ త్రిష రాజనర్సింహ, సంగారెడ్డి, మెదక్ గ్రంథాలయ సంస్థ చైర్మన్‌లు అంజయ్య, సువాసిని రెడ్డి, మహిళా నాయకురాలు గిరిజాషేట్కార్‌తో పాటు తదితరులు ఉన్నారు.

## బీజేపీ పాలనలో పేదల 65లక్షల ఓట్లు గల్లంతు

### : రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్

అందోల్ మేజర్ న్యూస్: కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ పాలనలో పేదల




ఓట్లు గల్లంతు అవుతున్నాయని, ఓటుహక్కును కొల్పోతున్నారని ఏఐసీసీ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జీ మీనాక్షి నటరాజన్ అన్నారు. శనివారం ఆందోల్ లోని ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆమె ప్రసంగించారు. బీహార్ రాష్ట్రంలో 65 లక్షల ఓట్లను తొలగించారని, తాను ఈ వాక్యాలు బాధ్యత యుతంగా మాట్లాడుతున్నానని, దొంగచాటుగా గెలిచేందుకు బీజేపీ కుట్రలు చేస్తుందని ఆమె ఆరోపించారు. బీజేపీ ప్రభుత్వం దేశ సంపదను ఉన్నత వర్గాలకు దోచిపెడుతుందని ఆమె విమర్శించారు. స్వాతంత్రం కోసం గాంధీ చేసిన విధంగానే తాము కూడా జనహితం కోసమే పాదయాత్రను చేపడుతున్నామన్నారు. నాయకులు కూడా ప్రజల్లోకి నేరుగా వేళితేనే సమస్యలు తెలుస్తాయని, వారి సమస్యలను పరిష్కరించుకునేందుకు అవకాశం ఉంటుందన్నారు. బీసీలకు 42 శాతం కల్పించేందుకు కేంద్రంపై ఒత్తిడి తీసుకొచ్చేందుకు సీఎంతో సహా ఢిల్లీలో మూడు రోజుల పాటు ధర్నా చేపడుతున్నామన్నారు. దేశానికి తెలంగాణ రాష్ట్రం రోల్ మోడల్‌గా నిలిచేలా పాలన కొనసాగుతుందన్నారు. కేంద్ర దర్యాప్తు సంస్థలు బీజేపీ చేతిలో కీలు బోమ్మలుగా మారాయని ఆమె ఆరోపించారు.

## బనకచర్లపై కాంగ్రెస్ వైఖరిని ఖండించిన ఎమ్మెల్యే చింత ప్రభాకర్



సంగారెడ్డి మేజర్ న్యూస్ : టీపీసీసీ రాష్ట్ర అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ సంగారెడ్డి ఎమ్మెల్యే మరియు బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు చింత ప్రభాకర్ తీవ్ర స్థాయిలో స్పందించారు. సంగారెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శనివారం మీడియాతో మాట్లాడిన ఆయన, “పీసీసీ అధ్యక్షుడు పాదయాత్రలు చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారు. అసలు హరీశ్ రావు గారిలాంటి నైతిక విలువలున్న నాయకులపై వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటు” అన్నారు. మాజీ మంత్రి హరీశ్ రావు గత బీఆర్ఎస్ పాలనలో చేసిన అభివృద్ధి ప్రజల ముందే ఉందని గుర్తుచేశారు. “బనకచర్ల ప్రాజెక్ట్ ఇంకా ప్రారంభం కాకముందే పూర్తి అయ్యిందని చెప్పడం అజ్ఞానం. బనకచర్లను మొదలుపెట్టేలా చేసింది హరీశ్ రావు గారే. కాంగ్రెస్ పార్టీకి సాగునీటి రంగంపై అంతగా అవగాహన లేదు,” అని ఎద్దేవా చేశారు.

**కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు**: ప్రస్తుతం తెలంగాణలోని సాగునీటి సమస్యలు, మేడిగడ్డ ప్రాజెక్ట్ మరమ్మతుల ఆలస్యం, కన్నెపల్లి పంప్ హౌస్ నిష్క్రియతుపై సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వ వైఖరిని ఆయన దుయ్యబట్టారు. “మీ సీఎం తన రాజకీయ గురువు చంద్రబాబును మెప్పు పరచేందుకే తెలంగాణ ప్రయోజనాలను తాకట్టు పెడుతున్నాడు,” అని ఆరోపించారు.

అలాగే, ఎన్నికల ముందు కాంగ్రెస్ ఇచ్చిన హామీలను గుర్తుచేస్తూ “ఆరు గ్యారంటీల్లో ఒక్కటి కూడా అమలు చేయలేదు. మహిళలకు 2500 రూపాయలు, ఆసరా పెన్షన్లు, రైతులకు బీమా – అన్నీ మాటలకే పరిమితం అయ్యాయి” అని విమర్శించారు.

**పాదయాత్రలపై ఫైర్** : “అధికారంలో ఉన్న పార్టీ పాదయాత్రలు చేస్తుందా? ప్రజల వ్యతిరేకతను దాచేందుకు పాదయాత్రలు చేస్తూ ఓటమి భయంతో మాట్లాడుతున్నారు. ఫోటోలకు ఫోజులు ఇవ్వడమే తప్ప ప్రజలకు ఏమీలేదు,” అని మండిపడ్డారు. “తెలంగాణ నీటి హక్కుల కోసం పోరాడేది బీఆర్ఎస్ మాత్రమే. బనకచర్లను అడ్డుకోవడం బీఆర్ఎస్ ధ్యేయం” అని స్పష్టం చేశారు. “తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు న్యాయం చేయగల శక్తి బీఆర్ఎస్ కే ఉంది,” అని చెప్పారు.

